

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై 21, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచిసోమవారం సాయంత్రానికి 3055 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 27.616టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400 ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టాకు 3300, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 90.879మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# సత్వరమే ఫిర్యాదులు పరిష్కారం

- పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలి
- ప్రజా ఫిర్యాదులు మొత్తం 249
- జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 21, ప్రభాతవార్త** ర్యాదులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విషయంలో కొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, డిపిఓ శ్రీధర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే, ఎడ్యుకేషన్, పోలీస్, గనుల శాఖ, డిజేబుల్ వెల్ఫేర్, దేవాదాయ శాఖ వంటి శాఖలు ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో వెనుకంజలో ఉన్నాయని బియాండ్ ఎస్.ఎల్.ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 249 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 103, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 16, పంచాయతీరాజ్ 16, స్కూల్ ఎడ్యుకేషన్ 15, పోలీస్ శాఖకు సంబంధించి 11 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

## జిల్లాలో పి4 గ్రామసభలను పక్కాగా నిర్వహించాలి



**నెల్లూరు కలెక్టరేట్, జులై 21, ప్రభాతవార్త** జిల్లాలో పి4 గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పి4లో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శిల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, జిల్లాస్థాయి అధికారులందరూ తమ శాఖల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఒక షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో పి 4 గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను గుర్తించడం, ఆర్థికంగా స్థిరపడిన మార్గదర్శిలను ఎంపిక చేసేందుకు గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపికచేసి మార్గదర్శిలు దత్తత తీసుకునేలా కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమ ఉద్దేశాన్ని తమ శాఖల పరిధిలోని కిందిస్థాయి సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ సిఇవో మోహన్‌రాజు, సిపివో నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డ్వామా పీడీ గంగాభవాని, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుజాత, డిటిసి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 21, ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు జిల్లాలో జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అందుబాటులో లేని కారణంగా వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అలాగే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అందుబాటులో లేని కారణంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్‌గా మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుని పార్టీ కేంద్ర కార్యాలయం నియమించడం జరిగింది.

## విజయదశమి నాటికి లబ్ధిదారులకు గృహాలు అందజేస్తాం : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 21, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయదశమి నాటికి బి, సి కేటగిరీల డబల్ బెడ్ రూమ్ గృహాలను లబ్ధిదారులకు అందించనున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయనున్నామని తెలిపారు. వివిధ కారణాలవల్ల లబ్ధిదారులకు కొన్ని గృహాలు మంజూరు కాలేదని, వాటికోసం గతంలో చెల్లించిన మొత్తాలను తిరిగి లబ్ధిదారులకు అందిస్తామని వెల్లడించారు. అనుమతులు లేని భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. నేషనల్ లోక్ అదాలత్ ద్వారా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 13 భవనాల నుంచి అపరాధ రుసుమును వసూలు చేశామని తెలియజేసారు . అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 9494018118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 1800 425 1113 టోల్ ఫ్రీ నెంబరు కు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 3, ఆప్కాస్ 3, ఇంజనీరింగ్ 11, టిడ్కో హౌసింగ్ 20, రెవెన్యూ 7, టౌన్ ప్లానింగ్ 7, పబ్లిక్ హెల్త్ 4, మొత్తం 55 అర్జీలను కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు సమస్యలన్నిటిని పరిష్కరించాలని విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకు నోటీసులు ఇచ్చిన కోవూరు ఎస్సై



**కోవూరు జూలై 21 ప్రభాతవార్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనపై మాజీ ఎమ్మెల్యే అసభ్యకరంగా వ్యాఖ్యానాలు చేశారంటూ ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేశారు తమ ఉత్తర్వులు లేకుండా నివాస స్థలం నుంచి ఎక్కడకు వెళ్లకూడదని వి చా ం ణ క ం పూర్తిస్థాయి లో సహకరించాలని , కేసును తారుమారు చేసేలా ప్రయత్నాలు చేయరాదని విచారణకు ఎప్పుడు పిలిచినా స్టేషనుకు హాజరు కావాలని పై నిబంధనను అతిక్రమిస్తే కోర్టు ఆదేశాల మేరకు అరెస్టు కూడా చేయడం జరుగుతుందని నోటీసులు జారీ చేశారు 25వ తేదీ ఉదయం 10 గంటలకు విచారణ నిమిత్తం కోవూరు పోలీస్స్టేషన్ కు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు




NOTICE TO APPEAR

# సీఎం పాలనానుభవంతో రాష్ట్రాభివృద్ధి

- నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు
- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు
- కావలి రూరల్ మండలం చలంచర్లలో ఇంటింటి ప్రచారం
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి
- రూ.6కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు





**కావలి రూరల్, జులై 21, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యుల వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని కావలి మండలం, చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరక లేకుండా పని చేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పని చేసే సీఎం పాలనలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బీపీసీఎల్, దగదర్తి ఎయిర్‌ఫోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పని చేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, ఖచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లోఓల్టేజి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి కి పబ్లిసిటి అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకటరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాయుడు రాం ప్రసాద్, మాజీ సోమశీల ప్రాజెక్టు చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, చలంచర్ల మాజీ సర్పంచ్ చాగంటి వెంకటేశ్వర్లు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్, బూత్ ఇన్‌ఛార్జీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి లో 29 లక్షలతో ఓవర్ హెడ్‌ట్యాంకుకు శంకుస్థాపన





**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో 29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకుకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతు మనదంతా ఒకే గ్రూప్ చంద్రబాబు గ్రూప్ అని విబేధాలు వీడి నాయకులు గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఆమె పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి ఇచ్చారని ఆమె తెలిపారు. ఒ వైపు అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటు మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటు సుపరిపాలన అందివ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మహిళలు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజల్ని ప్రశ్నిస్తే వారు అప్యాయతగా సమాధానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. పెనుబల్లి హైస్కూల్‌లో వర్షాకాలం చాలా ఇబ్బందిగా ఉందని విద్యార్థులు అడుగగా పెనుబల్లి హైస్కూల్ ప్లే గ్రౌండ్‌లో గ్రావిల్ తోలిస్తామని హామి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం జరిగింది, పెన్షన్ 4 వేలకు పెంచడం జరిగింది, మూడు సిలిండర్లు గ్యాస్ కనక్షన్లు ఇవ్వడం జరిగింది, రానున్న 4 సంవత్సరాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అనూహ్యరీతిలో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆమె హామి ఇచ్చారు. ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు, త్వరలో పేదలకు ఇళ్ళ స్థలాలు పక్కాగృహనిర్మాణాలు రైతులకు అన్నదాత సుఖీభవ వేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్లారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడి నారాయణరెడ్డి, ట్రాన్స్‌కో ఏడి రమేష్ ,మండల నాయకులు బత్తల హరికృష్ణా,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్ నారాయణ, బిజెపి మండలాధ్యక్షులు మనోహర్‌రెడ్డి సర్పంచ్ ఓడా పెంచలయ్య,మహేంద్ర, తాతా సురేంద్ర, కోసూరి గోపి, బొల్లెద్దుల నారాయణ, కావేటి కృష్ణయ్య, తిక్కవరపు మల్లారెడ్డి, గుమ్మా సుధాకరయ్య, షేక్.సలీం, షేక్.రియాజ్, గుమ్మ విష్ణువర్ధన్, యల్లసిరి నారాయణ, నరేష్ ,మినగల్లునాయకులు గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత, బొర్రు రాము,కాటంరెడ్డి సురేష్‌రెడ్డి, సాల్మాన్‌పురం నాయకులు రఘురామిరెడ్డి , పార్టీ ఉపాధ్యాక్షులు జల్లిల్ల నరేష్, యూనిట్ ఇంచార్జి శంఖవరం నరసింహులు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. మినగల్లు గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన పక్కాగృహ నిర్మాణాలు, ఇళ్ళ స్థలాలు చూసిన ఆమె వెంటనే అందులో ఉన్న చెట్లను తొలగించి కాలనీ శుభ్రం చేయాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు లేని చిన్నారులకు అండగా ఉంటానని హామి ఇచ్చారు.

# అద్వాన్నంగా అంగన్‌వాడీ కేంద్రాలు : వేలల్లో జీతాలు,ఖాళీగాకేంద్రాలు







**కలిగిరి, జూలై21, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలు పర్యవేక్షణలోపంతో మనుగడనే కోల్పోతున్నాయి. రికార్డులేమోపుల్, చిన్నారులేమోనిల్. అనేచందంలో కేంద్రాలు నడుపబడుతున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను భలోపేతం చేసి త ద్వారా గ్రామాలలోని మ హి ళలు, గర్భవతులు, బాలింతలు, కిషోరు బాలికల పౌష్టికాహారం అందజేసి వారిని అన్నివిదాలా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు కోట్లాదిరూపాయలు ఖర్చుచేసి అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దాని ద్వారా గ్రామాలలో ఉన్న పేద,మద్యతరగతి, మహిళలకు వరంగా ఈ ప్రాజెక్టు మా రింది. పేద కుటుంబాలు నుండి వచ్చిన మహిళలకు అన్ని సౌకర్యాలు అందవు కనుక ప్రభుత్వమే వా రిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాలు అందజేస్తుంది. తల్లి గర్భం దాల్చిన దగ్గరనుండి, ప్రసవనం అయ్యేవరకూ అన్నివిదాలా తోడు ఉంటుంది. తల్లికి కావలసిన పౌషకాహాలతోపాటు ఆరోగ్య సమస్యలనుకూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తీరుస్తుంది. బిడ్డ పుట్టిన మొదలు 5వ సంవత్సరం వచ్చే వరకూ వారికి అన్నివిదాలా పౌష్టికాహారం అందజేస్తుంది. బిడ్డకు 3వ సంవత్సరంనుండి ప్రీస్కూ ల్స్ ద్వారా కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి వారికి విద్యతోపాటు ఆటపాటలు, నేర్పిస్తుంది. కౌమా రదశలో ఉన్న విధ్యార్థినలకు పౌష్టికాహారంతోపాటు వారికి ఆరోగ్య సమస్యలను తీరుస్తున్న అంగన్ వాడీ కేంద్రాలు అధికారుల నిర్లక్ష్యంవల్ల అనుకున్న గమ్యాలను చేరడం లేదు. దీనితో ప్రభుత్వం తల పెట్టిన సంకల్పం కొందరు అధికారుల తీరుతో రికార్డులకే పరిమిత మౌతుంది. ఒకప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులతో కలకళలాడుతుండగా నేడు చాలాకేంద్రాలు మూతపడే పరిస్తితికి వస్తున్నాయి. దీనికి కారణం ఆయా స్కూళ్ల పర్యవేక్షణాలోపం, అధికారుల పనితీరుకు ఇలాంటివి అద్దంపడు తున్నాయి. కలిగిరి మండలంలో రెండు అంగన్‌వాడీ సెక్టారులు, ఇద్దరు ఐసిడియస్ సూఫర్ వైజర్లు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు పనిచేస్తున్నా చాలా కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాలకు పిలలు రావ డంలేదు. అంగన్‌వాడీ టీచర్లు సరిగా కేంద్రాలపై దృష్టి పెట్టకపోవడంతోనే ఇలాంటి పరిస్తితివచ్చిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నా చాలామంది సొంతపనులకే అధిక ప్రాదాన్యతిస్తూ కేంద్రాలను గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మేమేమి తక్కువా అన్నట్లు సూఫర్‌వైజర్లుకూడా అదేపందాలో పయనిస్తున్నారని, మీటింగుల్లో రికార్డులు రాయడం జీతాలు తీసుకోవడం తప్పకేంద్రాలపై ఎవ్వరికీ భాద్యత లేకుండా పోతుందని ప్రజల నుండి పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. కలిగిరి మండలం వీర్నకల్లు పంచాయితీలు రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉంటే ఒకస్కూల్లో ఒక్కరూ, మరోస్కూల్లో నలుగురు చిన్నారులు ఉన్నారంటే అంగన్వాడీ అధికారుల పనితనం అర్ధమవుతుంది. ఒక్క వీర్నకల్లులోనేకాదు. మండలంలలోని చాలా స్కూళ్లల్లోనూ ఇదే పర్తితిఅని వినిపిస్తుంది. మండలంలో చాలా చోట్ల ఇదే పరిస్తితి ఉన్నా విషయం అది కారులకు తెలి సినా తమ జీతం తమకు వస్తున్నప్పుడు వీటితో తమకేం పనిఅంటూ అధికారులు మిన్నకుండి పోతు న్నారు. ఉన్నతాదికారులైనా కలుగజేసుకొని వీరిపై చర్యలు తీసుకోకపోతే కేంద్రాలు మనుగడనే కోల్పో యే ప్రమాదముంది. ఇదే జరిగితే చాలాకేంద్రాలు పిలల్లులేని అంగన్వడీ కేంద్రాలుగా మిగిలిపోతాయని ప్రజలనుండి విమర్శలు వస్తున్నాయి.

# చెన్ను అశోక్ చే మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు



**ఏపూరు(రాపూరు), జూలై 21ప్రభాతవార్త :** రాపూరు మాజీ యంపీపీ స్వర్గీయ చెన్ను బాలకృష్ణా రెడ్డి కుమారుడు చెన్ను అశోక్ రెడ్డి చే సూపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం సోమవారం సాయంత్రం రాపూరు మండలంలోని ఏపూరు, ఓబులాయపల్లి గ్రామాలలో నిర్వహించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామ కృష్ణ ఆదేశాల మేరకు, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో ఆయన సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అశోక్ రెడ్డి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలోని ప్రతి ఇంటికి వెల్లి సుపరిపాలనలో తోలి అడుగు కరపత్రాలను అందజేస్తూ గ్రామంలో వున్న సమస్యలను తెలుసుకుంటూ ముందుకెల్తున్నారు. చెన్ను అశోక్ రెడ్డి పర్యటించిన ప్రతి చోట గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ రాపూరు మండలాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకలు అకిలివలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,వైస్ యంపీపీ వెంకట స్వామి, మందాటి చంద్రమోహన్, యం. వెంకటరమణా రెడ్డి, పలువరు బుత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

# ఆర్టీసీలో ఉద్యోగులకు వేదింపులు



**ఉదయగిరి, జులై 21, ప్రభాతవార్త :** ఉదయగిరి ఆర్టీసీ డిపోలో ఉద్యోగస్తులను అనవసరమైన కారణాల చేత అధికారులు వేదిస్తున్నారంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీ ఎక్కబోయే ముందు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తారని మద్యం సేవించి ఉన్నట్లు రుజువు అయితే అతనిని ఆపి మరొక డ్రైవర్ని పంపిస్తారని ప్రయాణికుల భద్రత కోసం ఇది సరైన పద్దతేనని కానీ ఆ వంకతో మెకానిక్‌లను కండక్టర్లను వేదించటం నిత్య కృత్యమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజంగా 30 పాయింట్లు పైబడి మద్యం తాగినట్లు రుజువు అయితే చర్యలు తీసుకోవచ్చునని కానీ కేవలం 20 పాయింట్లు చూపించిన కండక్టర్లకు సస్పెండ్ చేస్తామంటూ డ్యూటీ నుంచి పక్కన పెట్టడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. ఒక సిగరెట్ తాగిన లేక ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగిన 20 పాయింట్లు చూపిస్తుందని 20 పాయింట్లు ఎలాంటి నష్టం అనేది లేదని పైగా కండక్టర్లకు అది ఎలా వర్తిస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. కార్మికుల పట్ల ఉద్దేశపూర్వకంగానే ఉన్నతాధికారులు వేదింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పశువులకు తాగునీటి సౌకర్యం



**వింజమూరు, జులై 21, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చంద్రపడియా గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షుడు వేమూరి దొరస్వామి నాయుడు ఆ గ్రామ పశువులకు, జీవాలకు పొలాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పూనుకున్నాడు. తమ సొంత నిధులను హెచ్చించి చెక్ డ్యాంలో ఎప్పటి నుండో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కంప చెట్లను జేసీబీతో తొలగించి నీటి నిల్వ ఉండేందుకు సౌకర్యాన్ని కల్పించారు. ఈ విధంగా నోరులేని జీవాలకు నీటి సౌకర్యం కల్పించడం పుణ్యకార్యంగా భావించి ఈ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి వెంకట నారాయణ, మక్కిన తిరుపతయ్య, మన్యం సుబ్బయ్య, పసుపులేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**వింజమూరు, జులై 21,ప్రభాతవార్త :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వింజమూరులోని సూరం బజార్ వెలమ బజార్ కాపు బజార్ ప్రాంతాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. దేశం నేతలు ఆయా ప్రాంతంలో ప్రతి నివాసానికి వెళ్లి కరపత్రాలను అందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వింజమూరు పట్టణ అధ్యక్షుడు కోదూరు నాగిరెడ్డి, వింజమూరు మండల కో కన్వీనర్ మందాల శ్రీనివాస్ నాయుడు, వింజమూరు టీడీపీ ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, చేబ్రోలు వసంతరావు, పాములపాటి మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, మా భాష, దుద్దుగుంట శ్రీనివాస్‌రెడ్డి, భాష్యం ఎరుకుల నాయుడు, బాదుల్లా పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పైన అవగాహన




**చేజర్ల జులై 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పెరమళ్ళపాడు ప్రాధమిక పాఠశాలలో సోమవారం గుడ్‌టచ్ ,బ్యాడ్ టచ్‌పై సంఘం సిఐ వేమారెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రస్తుత సమాజంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలని చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. స్వీయరక్షణ పై వారి భద్రతపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు పాఠశాలలోను బాగ చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చేజర్ల జులై 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పలు గ్రామాలలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని సోమవారం యుటిఎఫ్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాముడూరు తూర్పుపల్లి, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల్ని కలిసి వారి సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతు చేజర్ల మండలంలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర స్దాయిలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం యుటిఎఫ్ అని అన్నారు. ఉపాధ్యాయులకు ఏ అవసరమైన యుటిఎఫ్ ద్వారా వారికి సేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్‌లో ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ ఎప్పుడు అగ్రభాగాన ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు వచ్చినప్పుడు యుటిఎఫ్ ముందుండి కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగినేని రమణయ్య, మండల నాయకులు ఆర్ వెంకటకృష్ణారెడ్డి, యుటిఎఫ్‌నాయకులు రవి బాబు, సుబ్రమణ్యం, సునీల్,మస్తాన్‌బాషా,సాధిక్, చిట్టిబాబు,తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగుకు విశేష స్పందన



**సంగం జులై 21 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకొని సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన లభించిందని తెలుగుదేశం నాయకులు నెల్లూరు పెంచలయ్య తెలిపారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశానుసారం, మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి సూచనలతో ఇచ్చిన టార్గెట్ ప్రకారం నూటికి నూరుశాతం గ్రామాలలో అన్ని ఇండ్లు తిరగడం జరిగిందని తెలిపారు. 4 వేలు పెన్షన్.... తల్లికి వందనం.... ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటి వాటికి ప్రజలు విశేష ఆదరణ చూపించారని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన పాలన ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలోమండల కార్యదర్శి గంగిశెట్టి సత్యం,మండల ప్రధాన కార్యదర్శి మాగం గిరి , బూత్ క్లస్టర్ ఇంచార్జి దండే పెంచలయ్య, మండల యువత నాయకులు మండల తెలుగుయువత అద్యక్షులు కర్నాటి చరణ్‌రెడ్డి, తెలుగు యువత ప్రెసిడెంట్ కర్నాటి ప్రమోద్ చరణ్‌కుమార్‌రెడ్డి, యువనయాకులు వినయ్‌రెడ్డి పాల్గోన్నారు. అలాగే జెండాదిబ్బ నాయకులు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, మండల మైనార్టీ సెల్ అద్యక్షులు పఠాన్ ఫయాజ్, గ్రామ బూత్ క్లస్టర్ ఇంచార్జి, గువ్వాడి చంద్రశేఖర్, గ్రామ స్కూల్ కమీటి వైస్ ఛైర్మన్ మరియు మండల మైనార్టీ సెల్ కార్య నిర్వహణ అధికారి సయ్యద్ సన్నావుల్లా, వార్డు మరియు గ్రామ మైనార్టీ అద్యక్షులు ఎస్‌కె షఫి, మండల ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరు కిషోర్, టిడిపి కార్యకర్త ఎస్‌కె మాబాషా, నాయకులు పాల్గోన్నారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచి పెట్టారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి వివరించడం జరిగిందని అన్నారు.

# మిదున్‌రెడ్డి అరెస్టు అక్రమం



**సీతారామపురం జులై 21 ప్రభాతవార్త :** చంద్రబాబు కక్ష సాధింపులు భాగమే వైఎస్ఆర్ సిపి ఎంపి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడమని, ఈఅక్రమ అరెస్టు తీవ్రంగా ఖండిసున్నామని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు అన్నారు. ఎంపి మిదున్‌రెడ్డి అరెస్టును ఉద్దేశించి ఆయన సోమవారం విలేఖర్లతో మాట్లాడారు. మిదున్‌రెడ్డి అరెస్టు అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నది సుపరి పాలన కాదని అరాచక పాలన కొనసాగిస్తు అధికారం ఉంది కదా అని లేని లిక్కర్ కేసును సృష్టించి వైఎస్ఆర్ సిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్దలో మంచి పద్దతి కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటే నాటి నుండి ఏదో ఒక విధంగా వైఎస్ జగన్ చుట్టు ఉన్న వారిపై తప్పుడు కేసులు బనాయించి వేదించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శిధిలావస్దలో శ్రీ ప్రసన్న రంగనాయకులు స్వామి దేవాలయం





**వలేటివారిపాలెం జూలై 21, ప్రభాతవార్త :** మండలంలోని నలదలపూరు గ్రామం నందలి శ్రీ ప్రసన్న రంగనాయకులు స్వామి దేవాలయం శిధిలావస్దకు చేరింది. అతిరధమహారధులు ఉన్న గ్రామం. ఈ ఆలయం ఆలనాపాలనాకు కరువైంది. ఒకప్పుడు ధూపదీప నైవేద్యేలతో దేధీప్యమానంగా విరాజిల్లిన ఆలయం నేడు కునారిల్లుతుంది. ఉత్స వాలు కనుమరగయ్యాయి. వర్షం వస్తే ఉరుస్తుంది. ఆలయసంపదను, ఆస్తులను పరిరక్షించాలి ్స న పురావస్తు, రెవిన్యూ, దేవాదాయ, పంచా యతీ తదితర శాఖల అధికారులు పట్టించుకోవడంలేదు. ఈ ఆలయ నిర్వహణకు పూర్వీకులు నలదలపూరు, గుళ్లపాలెం తదితర గ్రామాల్లో భూములు కేటాయించి ఉన్నారు. వీటి కౌలు ద్వారా ఏడాదికి సుమారు రూ.5లక్షలకి పైగా ఆదాయం వస్తుంది. ఇప్పటికైనా గ్రామపెద్దలు, అధికారులు స్పందించి ఈఆలయాన్ని అభివృద్ధికి కృషిచేయాల్సి ందిగా పలువురు కోరుతున్నారు.

**వివరాల్లోకి వెళితే...**

మండలంలోని నలదలపూరు గ్రామానికి కందుకూరు ప్రాంతంలో ఒక ప్రత్యేకత ఉంది. ఈ గ్రామానికి చెందిన కీ.శ.13వ శతాబ్దంలో రెడ్డిరాజుల కాలంలో ఈ ఆలయం నిర్మంచినట్లు పెద్దలు చెప్తున్నారు. 1937దశకంలో ఈ గ్రామనివాసి బత్తిన పెరుమాళ్లనాయుడు ఎంపీగానూ, మద్రాస్ అసెంబీ ్ల సభ్యులుగానూ, 1962లో ఆయన
కుమారుడు నరసింహులు నాయుడు సర్పంచ్ గా పనిచేశారు. వీరి హయాంలో ఈ ఆలయం భక్తుల పూజా కార్యక్రమాల్తో ధూపదీపనైవేద్యాలతో ధేదీప్యమానంగా విరాజిల్లినట్లు పెద్దలు చెప్తున్నారు. నలదలపూరుసమీప ప్రాంతాలలోని వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించేవారు. ఆధ్యాత్మికేంద్రంగా విరాజిల్లింది.

**ప్రస్తుత పరిస్దితి:**

ఆలయం శిధిలావస్దలోఉంది. గోపురం పాడైపోయింది. పైకప్పు వర్షానికి ఉరుస్తుంది. విగ్రహాలు తడుస్తున్నాయని పలువురు చెప్తున్నారు. ఆలయ భూమి ఆక్రమణలకు గురైందని పలువురు ఆరోపిస్తు న్నారు. ఈ ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉంది. అయినా సంబందిత అధికారులు సైతం మొక్కుబడిగా కాలం గడుపుతున్నారు. అభివృద్ధి గురించి ఆలోచించే నాధుడేలేరు. స్వామివారికి ఉత్స వ కార్యక్రమాలు క్రమంగా జరగడంలేదు. దీంతో గ్రామానికి అరిష్టంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో స్వామివారికి గ్రామస్తులు చేసిన పూజలు వలన అనేక మంది మంచి ఉన్నత స్దితిలో ఉన్నారు. మాజీ డీజీపీ మన్నం మాలకొండయ్య ఐపీఎస్‌తోపాటు పలువురు ఈ గ్రామానికి చెందిన నేతలు ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఉన్నత స్దాయిలో ఉన్నారు. మరికొందరు ఇతర దేశాలలో ఉన్నారు. దీంతో ఆలయ అభివృద్ధికి విరాళాలుకు కొదువ లేదు. దండిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు ప్రభుత్వసీజీఎఫ్ నిధులుకు అవకాశం ఉంది. పైగా నలదలపూరు సర్వేనంబరు 11,70,221,53,113 తదితర నంబర్లలో సుమారు 25ఎకరాల భూమి ఉంది. అదేవిధంగా గుళ్లపాలెంతోపాటు పరిసర గ్రామాల్లో సైతం విలువైన భూములు ఉన్నాయి. వీటి ద్వారా కౌలు వస్తుంది. ఈ వనరులును ఉపయోగించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాల్సి ందిగా పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

**ఆదిపత్యంపోరు:**

ఆలయ వంశపారంపర్య దర్మకర్తలుకు అధికారపార్టీ నేతలకు మద్య నిధులు సమకూర్చడంలోనూ, కార్యక్రమ నిర్వహణలోనూ గత కొన్నేళ్లుగా ఆదిపత్యపోరు నడుస్తున్నట్లు తెలుస్తుంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు అధికారం చెలాయించాలని బావిస్తుండడం, ఈ విషయంలో వంశపారంపర్యదర్మకర్తల మనోభావాలు ఏకీభవించకపోవడం, వీరిని సమన్వయం చేయడంలో స్దానిక అధికారులతోపాటు పాలకులు విఫలం అవుతుండడంతో ఆలయభివృద్ధి ముందుకు సాగడం లేదు. దీంతో అభివృద్ధికార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఎమ్మెల్యే దృష్టిసారించాలి:**

ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషిచేయాల్సి ందిగా పలువురు భక్తులు కోరుతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజలు బారీగా ముందుకు వస్తున్నారు. ఈ నేపద్యంలో గ్రామపెద్దలు సమస్యను స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకపోవాలి. దాతల విరాళాలు, ప్రభుత్వ నిధులు సేకరించాలి. ఆలయానికి పూర్వవైభవం తీసుకరావాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# వేమిరెడ్డిని ఘనంగా సత్కరించిన రెవిన్యూ శాఖ


**– జిల్లా కలెక్టర్ తరపున ఘనంగా సత్కరించడం రెవెన్యూ అధికారి డి హుస్సేన్ సాహెబ్**

**– రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**నెల్లూరు కలెక్టరేట్, జులై 21, ప్రభాతవార్త :** 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక మహోత్స వాల నిర్వహణకు ఆర్థిక సహాయం చేసి ప్రోత్స హించిన నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ తరపున ఘనంగా సత్కరించిన జిల్లా రెవెన్యూ అధికారులు రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు. నెల్లూరు జిల్లాలో 10 వ రెవెన్యూ క్రీడా సాంస్క ృతిక ఉత్స వాలను ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ ఈనెల 11, 12, 13 తేదీల్లో నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో 10 వ జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్స వాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా రెవిన్యూ క్రీడా సాంస్క ృతిక ఉత్స వాలలో పాల్గొన్న జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు విపిఆర్ వారి ట్రస్ట్ తరపున క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది. జిల్లా రెవెన్యూ క్రీడల నిర్వహణకు 11 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో జిల్లా రెవిన్యూ శాఖ అధికారులకు అందజేయడం జరిగింది. జిల్లాలో పదవ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్స వాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారులు, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి జిల్లా కలెక్టర్ తరపున వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సత్కార కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లంపాటి పెంచలరెడ్డి, కె. డానియల్ పీటర్ రావు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యం నరసింహులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, జూలై 21, ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మంచికంటి రామస్వామి కుమారుడు వెంకట సౌరవ్ వివాహం సోమవారం జరిగిన సందర్భంగా కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# జొన్నవాడ శ్రీ కామాక్షితాయి సేవలో సోమిరెడ్డి శృతి



**బుచ్చి జులై 21 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయికి సోమిరెడ్డి శృతిరెడ్డి సారె సమర్పించారు. శ్రీభ్రమరాంబిక సేవా సమితి నెల్లూరు సేవా బృందం ఆద్వర్యంలో అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ చేశారు. సారె సమర్పణ అనంతరం శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని దర్శించుకొని పూజలు చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్బంగా శృతి మాట్లాడుతు శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులు రెడ్డి వారిని ఆహ్వానించి ప్రత్యేకంగా పూజలు చేయించారు.

# పోలీస్ అధికారులకు బాధితుల మొర



**నెల్లూరు క్రైమ్, జూలై 21, ప్రభాతవార్త :** జిల్లా యస్. పి. జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం సోమవారం ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఎస్పీ అధికారులను ఆదేశిం చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదా రులతో మాట్లాడి వారి సమస్యలను డీఎస్పీలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 82 ఫిర్యాదులు అధికారులు తెలిపారు. బాలాజీ నగర్ స్టేషన్ పరిధికి చెందినటువంటి వ్యక్తి ఓ నగల షాప్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు, పోస్టాఫీస్‌లో పని చేస్తున్న అంకమ్మ రాజు అనే వ్యక్తి, ఆ శాఖలో డ్రైవర్ జాబ్ ఇప్పిస్తానని నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు నగదు తీసుకొని, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని అదేవిధంగా చిన్న బజారు పరిధికి చెందిన వ్యక్తిని, తిరుపతికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి తిరుపతిలో లాజిస్టిక్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నట్లు, తనకి నెల్లూరు బ్రాంచ్‌లో సీనియర్ సేల్స్ మేనేజర్ గా జాబ్ ఇప్పిస్తానని నమ్మించి ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. కావలి పరిధికి చెందిన మహిళను తన భర్త చనిపోయిన తర్వాత కూరగాయలు మార్కెట్లో కూరగాయలు అమ్ముకుంటున్నట్లు, అదే ప్రాంతానికి చెందిన గొల్లపల్లి హరిబాబు, వెంకట్రామయ్య అనే వ్యక్తులు వారితో సంబంధం పెట్టుకోవాలని వేధిస్తున్నారని, తన మీద దాడి చేశారని, వారు చెప్పినట్టు వినాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ డిఎస్పి సింధుప్రియ, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సిహెచ్ రామారావు, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, జూలై 21, ప్రభాతవార్త :** తూర్పు గోదావరి జిల్లా తుని ప్రాంతం నుండి గంజి కొనుగోలు చేసి నెల్లూరులో అమ్మేందుకు తీసుకొచ్చిన ఇద్దరు తమిళనాడు వాసులను నెల్లూరు ఎక్సైజ్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడుకు చెందిన కర్ణదాసన్, రాజేశ్వరన్ అనే వ్యక్తులు తునికి చెందిన సతీష్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి జిల్లాలోని దగదర్తి మండలం దుండిగంలో విక్రయించేందుకు నెల్లూరుకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి. దయాగసాగర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి, ఎస్సై కాలేషావలి తమ సిబ్బందితో కలిసి నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ హెచ్ సి ఎం.కిరణ్ సింగ్, పీసీలు గిరిబాబు, జీవీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్టానికి వరం
# కోవూరు నియోజకవర్గం ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేస్తాం.

**కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తా..**

**కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు.**

**ప్రజావసరాల తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా కర్తవ్యం.**

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



**కొడవలూరు, జులై 21 ప్రభాతవార్త:** ఆర్థిక సంక్షోభంలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. జిల్లా టిడిపి అధ్యక్షులు , రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొడవలూరు మండలంలోని రామన్నపాలెం, మానేగుంటపాడు, ఆలూరుపాడు గ్రామ టిడిపి నాయకులు , కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాల అమలు తీరుపై ఆమె ఆరా తీశారు. మీ ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ తల్లికి వందనం పథకం అందిందా అని అడిగి తెలుసుకున్నారు.. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓప్పిగా వింటూ చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించవల్సి ందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని రానున్న నాలుగేళ్ల అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకొనేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో చేపట్టామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారనన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇఫ్కో కిసాన్ సెజ్ మరియు మిధాని లలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇఫ్కో, మిధానిలలో పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కేంద్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేసామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ యిచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. భావి తరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. 1 వ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే అధికారులు, ప్రజా ప్రతినిధుల ఇంటికెళ్లి పెన్షన్ అందివ్వడంతో పాటు స్థానిక సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించి ప్రజా సేవ చేసే అవకాశం కల్పిస్తున్న చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిజువి శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు దేగా దయాకర్ రెడ్డి, కాకి శీనయ్య, నిశ్చల్ రెడ్డి, వినీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీ.సీ. జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు రూరల్ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంత్రికి శాలువాతో సత్కరించారు. రూరల్ నియోజకవర్గం సంబంధించి పలు విషయాలు ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు పామూరు సుధాకర్ రెడ్డి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు స్వీకరించిన తహసిల్దార్ చంద్రశేఖర్



**విడవలూరు, జూలై 21, ప్రభాతవార్త:** ప్రజావేదిక పరిష్కారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల ప్రజలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు చేరుకుని వారి సమస్యలను తహసిల్దార్ కె. చంద్రశేఖర్‌కు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ వెనిదిరిగారు. అనంతరం వీఆర్వోలతో పలు అంశాలపై సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నగేష్ కుమార్ ఆధ్వర్యంలో కూడా వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్. స్వర్ణలత, సూపర్నెంట్ వెంకట రమణమ్మ, పిటిపిఆర్డి మస్తాన్ ఖాన్, హౌసింగ్ ఏఈ, సీనియర్, మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్లు, ఏఎస్ఓ శ్రీనివాసులు, వీఆర్వోలు, ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్లు, వ్యవసాయ అధికారిని సిహెచ్. శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజా వేదికలోఇళ్ల స్థలాల కొరకు అర్జీలు



**కొడవలూరు, జూలై 21, ప్రభాతవార్త:** మండల ప్రజలు సోమవారం జరిగిన ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు చేరుకుని వారి సమస్యలను తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డికి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలు ఇళ్ల స్థలాల కొరకు ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ స్థలం ఎక్కడ కూడా లేదు ఒకవేళ ప్రభుత్వ స్థలం ఉన్నట్లయితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే వీఆర్వోలతో రెవెన్యూ సమస్యలపై పలు సూచన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి,తండ్రి మరణంతో ఆగిన చదువులు



**మర్రిపాడు, జూలై21,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో తల్లిదండ్రుల మరణంతో అనాధలైన ఇద్దరు బిడ్డలు. పొంగూరు గ్రామంలోని బిసి కాలనీకి చెందిన గుజ్జుల సునీతకు ఆత్మకూరు మండల అల్లీపురంకు చెందిన గుజ్జుల పెంచలయ్యతో వివాహమైంది. కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. వారిది మధ్యతరగతి కుటుంబం. వారికి ఇద్దరు మగబిడ్డలున్నారు. వారు ఆనందంగా కాలాన్ని నెట్టుకొస్తున్న సమయంలో పెంచలయ్య అనారోగ్యానికి గురై మృతిచెందాడు. అయినా ఆమె దుఖాః దిగమింగుకొని ఇద్దరి బిడ్డలను తీసుకొని తమ పుట్టిల్లు అయిన పొంగూరుకు చేరుకుంది సునీత. తల్లిదండ్రులవద్దనే పిల్లలకు తండ్రి లేని లోటు తెలియకుండా పెంచుకుంటూ చదివించుకుంటూఉండేది. విధి ఆ కుటుంబంపై పగబట్టిందో ఏమో కానీ ఇటీవల తల్లి సునీత పనికి వెళ్ళి వచ్చి నీళ్ళసొంపులో నీళ్ళు పట్టుకుంటుండగా ప్రమాదవశాత్తులో కాలుజారి సొంపులో ఒరుక్కొని మృతిచెందింది. దాంతో ఆమె కుమారులు గుజ్జుల నర్సింహులు , వెంకట సుధీర్‌లు అనాధలయ్యారు. వీరిలో ఒకరు ఇంటర్, మరొకరు టెన్త్ చదువుతున్నారు. తల్లిదండ్రులిద్దరూ మృతిచెందడంతో ఆ ఇద్దరు పిల్లలు తల్లడిల్లిపోయారు.ఆ బిడ్డలను ఓదార్చడం ఎవరితరమూకాలేదు. ఒంటరి అయిన ఇద్దరూ బిడ్డల చదువులు మధ్యలో ఆగిపోయాయి. సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పి-4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకఉ కృషి చేస్తున్న జిల్లా అధికారి కలెక్టర్ ఈ అనాధ బిడ్డలను అక్కున చేర్చుకొని వారి చదువులు కొనసాగించడానికి సహకారం అందిస్తారని, ఎవరైనా దాతలు ముందకు వచ్చి వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్థిక లావాదేవీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ గంగాధర్**



ఆత్మకూరు, జులై21,ప్రభాతవార్త : ఆత్మకూరు సర్కిల్ పరిధిలో ఆర్థిక అవసరాల నిమిత్తం జరిపే ఆర్థిక లావాదేవీలపై ప్రజలు అప్రతమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. తమ విలువైన ఆస్తుల కొనుగోలు, అమ్మకాల్లో ఇతర వ్యాపార లావాదేవీల సమయంలో నగదు బదలాయింపుల్లో అతి జాగ్రత్తగా ఉండాలని సిఐ గంగాధర్ సూచించారు. బ్యాంకుల నుండి, లేదా ఇతర ప్రాంతాల నుండి నగదును తీసుకెళ్ళే సమయంలో చుట్టుప్రక్కల వ్యక్తుల కదలికలనఉ గమనిస్తూ జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా తమను అనుసరిస్తున్నారని అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలన్నారు. పలు రద్దీ ప్రాంతాల్లో విలువైన నగదు, వస్తువుల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సిఐ గంగాధర్ తెలిపారు.

## రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ నేడే

**ఆత్మకూరు, జులై21,ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో " రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో" క్యూ ఆర్ కోడ్‌ను మంగళవారం సాయంత్రం 4గంటలకు ఆత్మకూరు పట్టణంలోని మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరుగుతుందని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. కావున పట్టణంలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## దగదర్తిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం



**దగదర్తి, జులై 21, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతుందని, సూపర్‌సిక్స్ చెప్పి ప్రజల్ని మోసపూరితం చేసి గెలిచిందని ప్రజల్ని మోసం చేస్తుందని, ఇచ్చిన హామీలు ఏవి సరిగా అమలుచేయలేదని అన్నారు. ఈ కార్యక్రమానికి దగదర్తి మండల అధ్యక్షులు మహేష్ నాయుడు, శేఖర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సేవల రేట్ల వివరాలను బోర్డులో పొందుపరచాలి



**నెల్లూరు, జులై 21, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లు నిర్వహించే ప్రతి ఒక్కరు ప్రజలకు తెలిసే విధంగా సేవల రేట్ల వివరాలను నోటీసు బోర్డులలో తప్పక పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత తెలిపారు. జిల్లా వై్య ఆరోగ్యశాఖ అధికారిణి పత్రిక ప్రకటన ద్వారా ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, 2002 రూల్, 2007 (9) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆసుపత్రి, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌ల నందు ఆ సంస్థ వారు అందించే ప్రతి కరమైన సేవకు వసూళ్లు చేసే రేట్లు వివరాలను స్థానిక ఆంగ్ల భాషలలో రోగుల ప్రయోజనం కొరకు రిసెప్షన్ కౌంటర్ నందు కనిపించే విధంగా రేట్లు వివరాలు ప్రదర్శించవలెనని యాజమాన్యం వారిని ఆదేశించారు. కనీస సేవల జాబితాను ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం 2002లో పొందుపరిచిన అనుబంధం-3 ప్రకారం రేట్ బోర్డును ప్రైవేటు ఆసుపత్రి, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌ల యాజమాన్యం వారు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశించారు. మేనేజ్‌మెంట్ వారు ప్రతి సంవత్సరం జులై ఒకటో తేదీ సేవల రేట్‌లలో సవరణలు ఉంటే సరి చేసి, సదరు జాబితాను రిసెప్షన్ కౌంటర్‌లో ప్రదర్శించి ఒక ప్రతిని, రేట్ బోర్డును ఫొటో తీసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించవలెను లేదా డీఈఎంఓఎన్ఎల్ఆర్-యాహూ.కమ్ కి మెయిల్ చేయాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశించారు. ఈ పక్రియ మొత్తం వారం లోపు పూర్తి చేయాల్సిందిగా గడువు లోపు వివరాలు పంపని వారిపై ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2002 రూల్ 2007(9) ప్రకారం తగు చర్యలు తీసుకోబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత యాజమాన్యం వారిని హెచ్చరించారు.

## 23న మండల మీట్

**బిట్రగుంట, జులై21, ప్రభాతవార్త:** బోగోలు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఈనెల 23వ తేదీన మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సుబ్రమణ్యం తెలిపాడు.ఎంపిపి మేకల సుజాత అద్యక్షతన జరిగే సమావేశానికి అన్ని శాఖల అదికారులు పూర్తిసమాచారంతో తప్పక హాజరుకావాలని ఆయన ఆదేశించాడు.

## చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలి



**కావలి, రూరల్, జులై21, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని కచ్చేరిమిట్ట ప్రాంతంలో కొన్ని సర్వేనంబర్‌లకు సంబందించిన ఇళ్ళ స్థలాలు చుక్కలభూమని రిజిస్ట్రేషన్ కాకపోవడంతో భాదితులైన ఆప్రాంత ప్రజలందరు సోమవారం తెలుగుదేశంపార్టి నాయకులు రయపాటి దిలీప్‌కుమార్ ఆద్వర్యంలో కావలి మండల తహసిల్ దార్ శ్రావణ్‌కుమార్‌ని గ్రీవెన్స్‌డే సందర్బంగ కలసి చుక్కలభూముల సమస్యలను పరిష్కరించాలని వినతిప త్రం అందజేశారు.ఈసందర్బంగ డి రతన్‌ప్రసాద్ మాట్లాడారు.మేము షుమారుగ ఈప్రాంతంలో 70ఏళ్ళ నుంచి నివసిస్తున్నామని 2016వరకు మాభూములకు రిజిస్ట్రేషన్ జరగడమేకాక బ్యాంక్‌లనుండి రుణాలు కూడా తీసుకొని వున్నామని తెలిపాడు.కాని 2016వ సంవత్సరంనుంచి 2023వ సంవత్సరం వరకు చుక్కలభామి అని రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఆర్దికంగమానసికంగ మాకుటుంబాలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటున్నామని వాపోయాడు.మాపిల్లల చదువులకు వారి పెళ్ళిళ్ళకు మరియు మాతల్లి,దండ్రుల ఆరోగ్యం సరిగాలేనపుడు వైద్యంకోసం ఆవసరమై అమ్ముకోలేక రుణాలుపొందలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విచారంవ్యక్తంచేశాడు.ప్రభుత్వంవారు మాపై దయచూపి మాకున్నటువంటి భూసమస్యలను తీర్చాలని కోరారు.ఈకార్యక్రమంలోఈదూరు జైపాల్,గందం ఇమ్మానియేల్,తాతపూడి ప్రసాద్‌రావు, సూరి పోగు సందేశ్,కొణిదల మార్క్,తాటిపత్తి ప్రసాద్,షాలేమ్‌రాజ్,మరియు ఆప్రాంత వాసులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేసిన ఎ.ఐ.ఐ.ఇ.ఎ




**కావలి, రూరల్, జులై21, ప్రభాతవార్త:** ఎ.ఐ.ఐ.ఇ.ఎ 75వ అవిర్భావ దినోత్సవ సందర్బంగ సోమవారం కావలి ఐ.సి.ఇ.యు ఆర్వర్యంలో కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం ఆశానికేతన్ కేంద్రంలో నత్యావసర వస్తువులను వితరణ చేశారు.ఈకార్యక్రమంలో కావలి భారతీయ జీవితభీమ సంస్థ(ఎల్ఐసి) బ్రాంచ్ మేనేజర్ ఎ బాలాజిఈబాబు ఐ.సి.ఇ.యు అద్యక్ష,కార్యదర్శులు సిహెచ్ ప్రణేంద్రకుమార్,బి సాయినాద్‌సింగ్ ఆశానికేతన్ సభ్యులు జషింత,పి శ్రీనివాసులు,బ్రాంచ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ క్రీడల ఎంపికలో పాల్గొని చత్తాచాటాలి



**కావలి, రూరల్, జులై21, ప్రభాతవార్త:** నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జూలై 30వ తేదీన జరిగే జూని యర్స్, సబ్‌జూనియర్స్ పారా అథ్లెటిక్స్ చాంపి యన్‌షిప్ 2025 క్రీడల ఎంపికలో పాల్గొనిసత్తా చాటా లని నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటి అద్య క్షుడు డిసి మాల్యాద్రినాయుడు కోరారు.కావలి పట్టణం లోని దివ్యాంగుల భవిత పాఠశాలలో సోమవారం దివ్యాంగులతో కలసి క్రీడల పోష్టర్లను ఆవిష్కరి ంచారు. నెల్లూరు జిల్లాలో వున్న పారా దివ్యాంగ క్రీడాకారులు పాల్గొనాలని మల్యాద్రి కోరారు.ఈసందర్బగం ఆయన మాట్లాడారు.జిల్లా స్థాయిలో జరిగే ఈక్రీడల్లో అర్హత సాధించిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపిక చేయబడునని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడిన వారిని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక చేస్థామని అన్నారు.జాతీయస్థాయిలో పతకాలు సాదించిన క్రీడాకారులకు ఉద్యోగాలలో 3శాతం రిజర్వేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలిపా రు. ఈ క్రీడలకు హాజరయ్యే క్రీడాకారులు తమ స్వంత ఖర్చులతో హాజరుకావాలన్నారు.తప్పని సరిగ దివ్యాంగుల సర్టిఫికేట్,ఆదార్‌కార్డు,ఫోటోలు తీసుకురావాలని తెలిపాడు.ఇవి అన్నీకూడ నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడి యంలో ఉదయం 9గంటల సమయంలో రిపోర్టు చేయాలని సూసించాడు.ఈకార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## మెతుకు అలకనంద నేత్రదానం



**కావలి, రూరల్, జులై21, ప్రభాతవార్త:** కావలి పట్టణ వైకుంటపురానికి చెందిన మెతుకు అలకనంద(59) ఆదివారం సాయంత్రం వారి స్వగృహంలో మృతిచెందారు.ఆమె నేత్రాలను కావలి రెడ్‌క్రాస్ సభ్యుడు ఎజె మల్లీశ్వరరావు ప్రేరణతో ఆమె భర్త మెతుకు కోటయ్య నేత్రదానానికి అంగీకరించాడు.కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకురాలు ఎల్లింద్ర శ్రీవాణి అలకానంద నేత్రాలను నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి దానంచేసేందుకు ఏర్పాట్లుచేశారు.ఆమె కార్నియాలను ఎల్‌వి ప్రసాద్ ఐఇన్సిట్యూట్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు.కుటుంభ సభ్యులకు మల్లీశ్వరరావు నేత్రదానప్రశంశాపత్రాన్ని అందించారు.మరణానంతరం నేత్రదానం చేయడంవలన మరో ఇద్వరికి చూపు కల్పించవచ్చునని నేత్రదానాన్ని కుటుంభ సాంప్రదాయంగ పాటించాలని ఇల్లింద్ర శ్రీవాణి తెలిపారు.ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వార జరిగిన 138వ నేత్రదానమని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపాడు.

## మేత పోరంబోకును ఇతరత్రాలకు కేటాయించవద్దు




**జలదంకి, జులై 21, ప్రభాతవార్త:** తాత, తండ్రుల హయాంనుంచి గ్రామ సంబందిత మేత పోరంబోకు భూమిని ఇతర అవసరాకు కేటాయించవద్దని ఆగ్రామ రైతులు తహసిల్‌దార్ ప్రమీలకు విజ్ఞప్తిచేశారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్బంగ జలదంకి పంచాయతి పరిది లోని నాగిరెడ్డిపాళెం రైతులు స్థానిక కార్యాలయంలో తహసిల్‌దార్‌ను కలిశారు.మేత పోరంబోకును ప్రభుత్వ అవసరాలనిమిత్తం ఎకరనుకేటాయిస్తున్నారన్న రూమర్సు వున్నాయని .అయితే గ్రామావసరాలకు ఎంతో ఉపయోగకరంగ వున్న పోరంబోకును కేటాయిస్తే తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటామని కావున పరిశీలించి న్యాయం న్యాంచేయాలని కోరారు.అందుకు స్పందించిన తహసిల్‌దార్ ప్రభుత్వ భూమిని అవసరమైన సందర్భాలలో తప్పక తీసుకోవడం జరుగు తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు కావున తప్పదు అయినను మీవిన్నపాన్ని గుర్తించి పరిశీలిస్తామని తెలియజేశారు.

## కావలిలో ఐదవ రోజూ కొనసాగిన కార్మికుల సమ్మె

**కావలి రూరల్, జూలై21ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట వ్యాప్తంగా చేపట్టిన సమ్మె ఐదవ రోజైన సోమవారం కూడా కావలిలో నిర్వహించారు. దీక్షా శిభిరం వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారని వీరి న్యాయపమైన డిమాండ్లను రాష్ట ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులను సైతం ప్రవేటు ఏజన్సీలకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, మున్సిపల్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఫెన్సన్ విధానం అమలు చేయాలని, కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ ఫధకాలన్ని అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెం. 36 ప్రకారంవేతనాలు ఇవ్వాలని, చట్టబద్దత కలిగిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంతవరకు కార్మికులు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు యం.పోలయ్య, ఎస్‌కె షాన్‌వాజ్, యూనియన్ నాయకులు తురకా శీనయ్య, జె. బాబు, క్రాంతి కుమార్, మహిళా నాయకులు పి. చిన్నమ్మ, పి. అనిత అప్పాటి, జ్యోతి, నారాయణమ్మ, అలేఖ్య, శైలమ్మ, తిరుపతమ్మ, పలువురు కార్మికులు తదితరులున్నారు.

## పేదలను పీడిస్తున్న మద్యం బెల్టు దుకాణాలను తొలగించండి



**కావలి రూరల్, జూలై21ప్రభాతవార్త :** నిరుపేదలను పట్టి పీడిస్తున్న మద్యం బెల్టు దుకాణాలను తొలగించాలని దళిత సంఘర్షణ సమితీ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి కోరారు. సోమవారం ఆర్డీఓ కార్యలయం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బెల్టుషాపులు ఎత్తివేయాలని నిరసన తెలిపి ఆర్‌డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షన జిల్లా సమితీ అధ్యక్షుడు ఎస్. మల్లి మాట్లాడుతూ కావలి డివిజన్‌లో మద్యం దుకాణాలు పాడుకున్నవారు గ్రామాలలో బెల్టు దుకాణాల కోసం వేలం పాట పెట్టి ఒక్కొక్కరి దగ్గర రూ. 2 లక్షలు డిపాజిట్లు కట్టించుకొని కాలనీకి 3 షాపుల చొప్పున ఒక ఊరిలో 8 దాకా షాపులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాత్రిళ్ళు విచ్చలవిడితనం ఐపోయిందన్నారు. డిపాజిట్ చేసి పాడుకున్నామని బెల్టు దుకాణదారులు బహిరంగంగానే చెబుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో కూల్ డ్రింక్ షాపులలో థమ్స్ఆప్ దొరికినట్లు మద్యం దొరుకుతుందని, హైవే షాపులో ప్రతి చోటా మద్యం విచ్చలవిడిగా దొరుకుతుందని, దేవాలయాల పక్కన, పాఠశాలల పక్కన కూడా దుకాణాలు పెట్టి అమ్ముతున్నారని చెప్పారు. వచ్చే రోజులలో మహిళల తోటి బెల్టుషాపులకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సత్యవతమ్మ, కోండమ్మ, లక్ష్మీనర్సు, నిరసన తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామి ఇచ్చారని వారు తెలిపారు.

## వైసిపి నేత రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శ



**కావలి రూరల్, జూలై21ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 34వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ కనుపర్తి రాజశేఖర్‌ను సోమవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. రాజశేఖర్ తల్లి ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట పలువురు వైసిపి నాయకులు వున్నారు.

## ప్రమాదంగా మారిన గుంత

**- పట్టించుకోని పంచాయతీ పాలకులు**



**వింజమూరు, జులై 21, ప్రభాతవార్త :** వింజమూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిలో పైపులైన్ల మరమ్మత్తుల కోసం తీసిన గుంత ప్రమాదకరంగా మారింది. అటువైపుగా ఉన్న నివాసాలకు వెళ్లే మార్గం లేక తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారు. పంచాయతీ పాలకులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత నివాసులు వాపోతున్నారు. ఇటీవల బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనుల్లో పంచాయతీ పైపులైన్ పగిలిపోవడంతో పంచాయతీ అధికారులు స్పందించి పగిలిన పైపులు సరి చేశారే కానీ గుంతను పూడ్చకపోవడంతో అటుగా వెళ్లేందుకు ఆ ప్రాంత వాసులకు ఇబ్బందికరంగా తయారైంది. అంతే కాకుండా గుంతలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల ఉత్పతితన అవుతున్నందున అనారోగ్య పరిస్థితిలో ఏర్పడే సూచనలు ఉన్నాయి. అంతే కాకుండా తాగునీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉందని, ఆ ప్రాంత వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంత వాసులకు ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడితే రోడ్డుపైకు వచ్చేందుకు వీలు లేకపోతుంది. కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లే పరిస్థితి లేదు. కనుక ఇప్పటికైనను ఉన్నతాధికారులైన పరిస్థితిని పరిశీలించి గుంతలు పూడ్చి రహదారి సౌకర్యం కల్పించాల్సిందిగా కోరారు.

## సదరంకు వచ్చే వారు నిర్ణీత పత్రాలతో రావాలి



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి సోమవారం సదరం స్లాట్ బుక్ చేసుకుని పరీక్ష నిమిత్తం వచ్చే రోగులు తప్పనిసరిగా వారి దగ్గర ఉన్న దృవీకరణ పత్రాలతో తప్పనిసరిగా హాజరు కావాలని డాక్టర్ ఎన్. అమృత తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం స్లాట్ బుక్ చేసుకున్న వికలాంగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి దగ్గర ఉన్న దృవీకరణ పత్రాలను ఆధార్‌తో కలిపి జెరాక్స్ తీసుకుని రావాలన్నారు.

## కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా బుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత అదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్ వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని సత్రం వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రతి నెల 10వ తేది లోగా ఎత్తు, బరువులు తూచి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని సూచించారు.

## వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని పలు బాల బాలికల వసతి గృహాల్లో కొన్ని సీట్లు ఉన్నాయని, వాటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఏఎస్‌డబ్ల్యూవో తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని చిన్న చెరుకూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, పల్లిపాడు బాల బాలికల వసతి గృహం, కోవూరు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం-3 , కొన్ని విద్యార్థులకు సంబంధించిన సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రమీల నగర్ ప్రాంతంలో 148 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రక్షిత నీటి పథకం పనులను సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఈ రెడ్డయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ నిర్మాణ పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఆయ న పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఏఈ చైతన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## పీ-4 గ్రామ సభలు పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తున్న పీ-4 గ్రామ సభలను ఆయా పంచాయతీల కార్యదర్శులు పారదర్శకంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల జాబితాలో ఏమైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని సరిదిద్ది పారదర్శకంగా జాబితాను తయారు చేయాలన్నారు. పూర్తిగా దృవీకరణ అయిన బంగారు కుటుంబాల జాబితాను ఆయా పంచాయతీల నోటీసు బోర్డులో ఏర్పాటు చేయాలన్నారు. కోవూరు మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న ఈ గ్రామ సభలను నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## పోషణ యాప్‌లకు వ్యతిరేకంగా అంగన్‌వాడీల ధర్నా



**కోవూరు జులై 21 ప్రభాతవార్త :** పేద గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆహారం ఆరోగ్యం , విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తున్న ఐసీడీఎస్ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు విరుద్ధంగా మారుతున్నాయని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై. సుజాతమ్మ పేర్కొన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలంటూ ఫేస్ యాప్ రద్దు చేయాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు , బాలింతలకు, చిన్నారులకు ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీలో పనిచేసే కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు ఏమీ అందడం లేదన్నారు. కనీసం జీతాలు కూడా పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో ఇచ్చిన ఫోన్లలో 90 శాతం పనిచేయడం లేదన్నారు. ఈ యాప్‌ల వలన ప్రీ స్కూల్ కార్యకలాపాలు దెబ్బతింటున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విడుదల చేసిన ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో మాదిరిగానే లబ్దిదారుల సంతకాలు తీసుకుని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం సీడీపీవో జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు వై. సుభాషిణి ఎల్‌వీ శేషమ్మ, రాజ్యలక్ష్మి, సునీత, కె. విజయమ్మ, తదితరులు ఉన్నారు.

